- మధ్యప్రదేశ్‌లో 'సోం' డిస్టిలరీ మూసివేత
- అమెరికాలో పట్టభద్రులైతే గ్రీన్‌కార్డ్: ట్రంప్
- 6 నెలల్లో లక్ష ఐటీ ఉద్యోగుల తొలగింపు
- పరీక్ష అక్రమాలకు పదేండ్ల జైలు: కేంద్రం
- మూడు నెలలకే 'అటల్ సేతు'పై పగుళ్లు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శనివారం SATURDAY 22.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 17 ‖ వెల (Price) రూ.6.50 | పౌర్ణమి


శనివారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం తిథి: పౌర్ణమి ఉదయం 6-38 వరకు, తదుపరి పాడ్యమి తెల్లవారుజామున 5-14 వరకు. నక్షత్రం: మూల సాయంత్రం 5-54 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-20 నుంచి సాయంత్రం 5-55 వరకు, పునర్ వర్జ్యం రాత్రి 3-11 నుంచి తెల్లవారుజామున 4-43 వరకు. రాహుకాలం: ఉదయం 9-01 నుంచి ఉదయం 10-39 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-43 నుంచి ఉదయం 7-29 వరకు. అమృతకాలం: ఉదయం 11-36 నుంచి పగలు 1-11 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## చీకట్లో ఎంజీఎం

నిలిచిన ఎక్స్‌రేలు, రక్త పరీక్షలు

ఇబ్బందులు పడిన రోగులు

**నిజామాబాద్ జడ్పీలో పవర్‌కట్**

› 11

## సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ వాయిదా

అనివార్య పరిస్థితులవల్లే అంటూ ఎన్‌టీఏ ప్రకటన

ఈ నెల 25 నుంచి 27 వరకు జరగాల్సిన పరీక్ష రద్దు › 10

నీట్, నెట్ పేపర్ లీకేజీల నేపథ్యంలోనే నిర్ణయం?

## 24లోగా తేల్చకుంటే నిరవధిక సమ్మె

జూనియర్ డాక్టర్ల హెచ్చరిక

నల్లదుస్తులతో నిరసన › 11






# కేసీఆర్ హయాంలో తెలంగాణ వికాసం

## పదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి



- చిన్న రాష్ట్రాలకు సక్సెస్‌ఫుల్ మాడల్‌గా రాష్ట్రం
- ఐటీ ఎగుమతులు 4 రెట్లు.. ఉద్యోగాలు 3 రెట్లు
- తెలంగాణ స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7.8 గిగావాట్ల నుంచి 19.3 గిగావాట్లకు వృద్ధి
- దేశ జీడీపీని మించిన రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధిరేటు
- పెద్ద రాష్ట్రాలను విభజిస్తే కలిగే ప్రయోజనాలివే
- ప్రపంచ ప్రఖ్యాత వీక్లీ 'ది ఎకానమిస్ట్' ప్రశంస

పదేండ్ల క్రితం 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించినప్పుడు.. తలసరి ఆదాయంలో 10వ స్థానం, భౌగోళిక విస్తీర్ణంలో 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నది. దశాబ్ద కాలంలో రాష్ట్రం అద్భుతమైన అభివృద్ధిని సాధించింది. కరెంట్ ఎప్పుడో పోతదో తెలియనిస్థితి నుంచి రెప్పపాటు కూడా సరఫరా నిలిచిపోని నిరంతర వెలుగు దివ్వెగా మారింది. పారిశ్రామికీకరణ, ఉద్యోగాల కల్పనలో గణనీయమైన ప్రగతిని సాధించింది. తలసరి ఆదాయంలో చిన్నరాష్ట్రాల్లో అగ్రస్థానానికి చేరింది. దేశ జనాభాలో 2.7 శాతం ఉన్న తెలంగాణ జీడీపీ వృద్ధి దేశ సగటును మించిపోయింది. పెద్ద రాష్ట్రాలను విభజిస్తే కలిగే ప్రయోజనాలకు తెలంగాణ అభివృద్ధి ఓ మాడల్.

› 6

**- ప్రత్యేక కథనంలో 'ది ఎకానమిస్ట్' కీలక వ్యాఖ్యలు**



రాష్ట్రమంత్రివర్గ సమావేశం అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# కటాఫ్ తేదీలు ఖరారు

## ఒకే దఫాలో 2 లక్షల రుణమాఫీ.. విధివిధానాలపై త్వరలో జీవో

- 2018 డిసెంబర్ 12– 2023 డిసెంబర్ 9 మధ్య రుణాలకే
- ప్రభుత్వంపై 31వేల కోట్ల భారం.. 47 లక్షల మందికి లబ్ధి
- అందుకు నిధులెట్లా సమీకరిస్తామనేది మా పర్సనల్ ఇష్యూ
- ఇంకా వివరాలు కావాలంటే భట్టి విక్రమార్కను అడగండి
- రైతుభరోసాపై సబ్‌కమిటీ ఏర్పాటు.. జూలై 15లోగా నివేదిక
- ప్రభుత్వ నిర్ణయాలపై ఇద్దరు మంత్రులు చెప్తేనే అధికారికం
- మిగతా మంత్రులు వారి వారి శాఖలకే పరిమితం కావాలి
- క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన సీఎం రేవంత్

### కోతలయ్యాకే రైతుభరోసా

**సెప్టెంబర్ దాకా పెట్టుబడిసాయం లేనట్టే.. అమలుకు చర్చల మెలిక** › 8

**జూలైలో కమిటీ నివేదిక.. ఆ తర్వాత అసెంబ్లీకి.. 2 నెలలు పట్టే చాన్స్**

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయించినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాయంలో శుక్రవారం సీఎం అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ మధ్య రైతులు తీసుకున్న రుణాలను రుణమాఫీ చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందుకు సుమారు రూ.31వేల కోట్లు అవసరమవుతాయని చెప్పారు. ఎనిమిది నెలల్లోనే రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. దీనిపై త్వరలోనే జీవో జారీచేస్తామని, నియమ నిబంధనలన్నీ › 8వ పేజీలో

# కాంగ్రెస్‌లోకి పోచారం

- **ఇంటికెళ్లి కండువా కప్పిన రేవంత్**
- **తిట్టిన కాంగ్రెస్‌లోకే ఎట్ల పోతవ్ ?**
- **కేసీఆర్ నీకేం తక్కువ చేసిండు?**
- **పోచారంపై బీఆర్ఎస్ ఆగ్రహం**
- **సీఎం ముందే నిలదీసిన నేతలు**
- **అడ్డుకుని.. కాంగ్రెస్ శ్రేణుల దాడి**
- **చోద్యం చూసిన పోలీసులు** › 5
- **సుమన్ సహా 11 మంది అరెస్టు**

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్

**పార్టీ మారితే బీఆర్ఎస్‌కు నష్టం లేదు**

**పోచారంపై నేనే పోటీ చేస్తా: బాజిరెడ్డి**

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : రాజకీయ విలువలుంటే, దమ్ముంటే కాంగ్రెస్‌లో చేరిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఆ పదవికి రాజీనామా చేయాలని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ చేశారు. పార్టీ మారేందుకు పోచారం చెప్తున్న కారణాలు చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉన్నదని › 5వ పేజీలో

**• వేలంపాటకు పూలబొకే**




తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లోని 67 బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లో జరిగిన వేలం ప్రారంభ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# అర్రాస్ వెనుక అదృశ్యశక్తి!

- బొగ్గు బ్లాకుల వేలం వెనుక ఉన్నదెవరో తేలాలి
- బీజేపీ, కాంగ్రెస్ కూడబలుక్కునే డ్రామాలు
- భట్టీ.. బొకేతో కేంద్రంపై యుద్ధం చేస్తారా?
- శ్రావణపల్లి బ్లాక్‌ను వేలం నుంచి తీసేయాలి
- ఆ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి › 2
- లేదంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం
- ఎప్పటికీ తెలంగాణ రక్షణ కవచం బీఆర్‌ఎస్సే
- మీడియాతో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

## సింగరేణి గొంతు కోసేందుకే గనుల వేలం

- **బీజేపీ నీతిలేని నిర్ణయాల్లో భాగమైన కాంగ్రెస్**
- **అవకాశవాదానికి పరాకాష్ఠ**
- **ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫిరాయింపుల డ్రామా**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం** › 2











